

వైసిపి జిల్లా అధ్యక్షులుగా రవీంద్రనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి - కడప

కడప వైసిపి జిల్లా అధ్యక్షులుగా కమలాపురం మాజీ ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి నియ మించారు. కమలాపురం వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా పి నరేన్ రామాంజనేయరెడ్డిని పార్టీ అధిష్టానం నియ మించింది. ఈ మేరకు బుధవారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి కడప జిల్లా వైసిపి నూతన అధ్యక్షులుగా పి రవీంద్రారెడ్డిని ప్రకటించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.



తాడేపల్లిలో జగన్‌తో రవీంద్రనాథ్‌రెడ్డి

విద్యుదాఘాతంతో

విద్యార్థి దుర్మరణం

- మరో విద్యార్థికి గాయాలు
- డిష్ వైరుకు విద్యుత్ సరఫరాతోనే ప్రమాదం
- పరిశీలించిన ఎమ్మెల్యే, విద్యుత్ ఎస్ఇ, డిఇఇ
- సంఘటనపై మంత్రి లోకేష్ ఆరా



మృతిచెందిన రహిమాన్



చికిత్స పొందుతున్న ఆద్నాం



విద్యుత్ ప్రమాదానికి గురవుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి-కడప

కడప నగరంలోని బెల్లం మండి వీధిలో ఇంటర్నేషనల్ కల్యాణ మండపం (టైటానిక్ బిల్డింగ్) వద్ద బుధవారం ఘోర ప్రమాదం చోటు చేసుకుంది.విద్యుదాఘాతానికి గురై ఓ విద్యార్థి దుర్మరణం చెందాడు. మరో విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. టూటౌన్ పోలీసుల కథనం మేరకు.. బెల్లం మండి వీధికి చెందిన అబ్దుల్ రహిమాన్ పెద్ద కుమారుడు బురేషి తంజువుర్ రహిమాన్ (11), ఆటో డ్రైవర్ అజ్మత్ అలీ కుమారుడు షేక్ ఆద్నాం అనే విద్యార్థులు ఇంటి సమీపంలోని విద్యాసాగర్ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్నారు. ఇద్దరూ రోజూ సైకిల్‌పై పాఠశాలకు వెళ్లి వస్తుంటారు. రోజులాగానే మధ్యాహ్నం భోజనం చేసిన అనంతరం సైకిల్‌పై పాఠశాలకు బయలు దేరారు. వీరు టైటానిక్ బిల్డింగ్ సమీపంలోకి రాగానే రోడ్డుపై తెగిపడిన కేబుల్ వైరు సైకిల్ వెనుక చక్రానికి తగిలింది. ఆ కేబుల్ వైరుకు సపోర్టుగా ఉన్న జిఐ వైరుకు విద్యుత్ సరఫరా కావడంతో విద్యుదాఘాతానికి గురై మంటలు రేగాయి. ప్రమాదంలో ఇద్దరూ కిందపడి గాయాలపాలయ్యారు. వెంటనే స్థానికులు స్పందించి చెక్కతో విద్యార్థులను పక్కకు తీశారు. అప్పటికే తన్వీర్ మృతిచెందాడు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తన్వీర్ అనే విద్యార్థి మృతిచెందాడు. మరో బాలుడు ఆదాంను చికిత్స నిమిత్తం హోలిస్టిక్ ఆస్పత్రికి తరలించారు. టూటౌన్ సిఐబి. నాగార్జున, ఎస్ఐ ఎస్.కె.ఎం. హుసేన్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, విద్యుత్ ఎస్ఇ, డిఇఇ

విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాధవి, విద్యుత్ ఎస్ఇ రమణ, డిఇఇ అనురాధ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, విద్యుత్ ఎస్ఇ మాట్లాడుతూ ఈ సంఘటన విద్యుత్‌శాఖాధికారుల నిర్లక్ష్యం వల్ల జరగలేదన్నారు. డిష్ ఆపరేటర్ నిర్లక్ష్యం వల్లే చోటు చేసుకుందన్నారు. ఇష్టానుసారంగా ఎలాంటి అనుమతి లేకుండా డిష్ వైర్లు విద్యుత్ స్తంభాలకు కట్టడం వల్ల ప్రమాదం చోటు చేసుకుందని పేర్కొన్నారు. డిష్‌వైర్లకు సపోర్టుగా జి వైరు కట్టడం, అవి పాతడి కావడంతో రోడ్డుపై తెగిపడ్డాయని, విషయం గమనించ విద్యార్థులు సైకిల్‌పై వెళ్తుండగా వెనుక టైర్‌కు జి వైర్ తగిందన్నారు. పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ తగలడంతో ట్రిప్ అయ్యి విద్యుత్‌షార్ట్ సర్క్యూట్ అయి ప్రమాదం చోటుచేసుకుందని ఎస్ఇ స్పష్టం చేశారు. సంఘటనకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించామన్నారు. స్పెష్ట డ్రైవ్ ఏర్పాటు చేసి అడ్డదిడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలపై ఉన్న వైర్లను తొలగించాలని ఎమ్మెల్యే ఎస్‌ని ఆదేశించారు.

సంఘటనపై విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆరా ..

విద్యుదాఘాతం సంఘటన తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. గాయంపడిన విద్యార్థికి మెరుగైన వైద్య సేవలందించాలని అధికారులను ఆదేశించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. మృతిచెందిన బాలుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన చెప్పారు.



డిస్ కేబుల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవి

మానవ మృగాలను కఠినంగా శిక్షించాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ డిమాండ్
కలెక్టరేట్ ఎదుట నిరసన

ప్రజాశక్తి - కడప అర్బన్

పశ్చిమ బెంగాల్ కలకత్తా నగరం ఆర్‌జి కర్ ఆస్పత్రిలో వైద్యురాలిపై అత్యాచారం చేసి, హత్య చేసిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో కడప కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా కడప కలెక్టరేట్ వద్ద నిరసన తెలియజేశామని చెప్పారు. వైద్యురాలపై దారుణంగా హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కఠినంగా శిక్షించాల్సిన బెంగాల్ ప్రభుత్వం సరైన సమయంలో స్పందించకపోవడం దారుణమని పేర్కొన్నారు. గౌరవ సుప్రీంకోర్టు సుమోటాగా స్వీకరించి 22 లోపు వివరాలు ఇవ్వాలని పదిమంది డాక్టర్స్‌ను నియమించడం హర్షించదగ్గ విషయమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని కోరారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాల అయినప్పటికీ మహిళలను చిన్నచూపు చూడడం దుర్మార్గమని చెప్పారు.



ప్రొద్దుటూరులో ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

మహిళలపై దాడులు, దౌర్జన్యాలు హత్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్ష, కార్యదర్శులు పి.చంద్రారెడ్డి పి. వెంకటసుబ్బయ్య, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం.పాపిరెడ్డి, రిమ్స్ నాయకులు భాస్కర్, పవను, దస్తగిరి, ఐఎంఎల్ , రఘురామయ్య లీడర్స్, ఐద్వా నగర్ అధ్యక్షురాలు జమీల, లతీఫా, శంషాబాద్, కాంట్రాక్టు ఉద్యోగులు రవి, ఉదయ్,మున్సిపల్ నాయకులు హాజరయ్యారు.

జెవివి సమతా విభాగం సంఘీభావం

కలకత్తా వైద్య కళాశాలలో పీజీ వైద్య విద్యార్థిని పై జరిగిన అమానుష దాడి, హత్యకు నిరసనగా బుధవారం రిమ్స్ వైద్య విద్యార్థుల నిరాహారదీక్షకు కడప జనవిజ్ఞానవేదిక, సమతా సభ్యులు కామేశ్వరమ్మ, అరుణ, సునీత, రాష్ట్ర కమిటీ సభ్యులు సరస్వతి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు దేశవ్యాప్తంగా రోజూ చోటు చేసుకోవడం ఆందోళన కలిగించే విషయం అన్నారు. చిన్న పిల్లల నుంచి పండు ముసలి వరకు అంద పై ఇలాంటి అకృత్యాలకు పాల్పడుతున్నారని చెప్పారు. ఇలాంటి సంఘటనలు చాల బాధాకరమని పేర్కొన్నారు. ప్రభుత్వాలు వీటిని నివారించే దిశగా చట్టాలు అమలు చేయాలని కోరారు. దోషులకు కఠిన శిక్షలు పడాలని తెలిపారు. ఈ సంఘటన కి బాధ్యులైన ప్రతి ఒక్కరిని శిక్షించి మహిళలకి అండగా ఉండాలని కోరారు.



కలెక్టరేట్ వద్ద నిరసన తెలియజేస్తున్న సిఐటియు నాయకులు

ప్రొద్దుటూరు : వైద్యవిద్యార్థిని దారుణంగా హత్య చేసిన నిందితలను కఠినంగా శిక్షించాలని కోరుతూ స్థానిక సిఐటియు కార్యాలయం నుంచి రాజీవ్‌సర్కిల్ వరకు సిఐటియు నాయకులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, పట్టణ కార్యదర్శి విజయకుమార్ మాట్లాడుతూ కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన సంఘటన మరువకముందే మహారాష్ట్రలో ఆరు సంవత్సరముల చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ముంతాజ్‌బేగం,పట్టణ కార్యదర్శి వెంకటసుబ్బమ్మ, రాములమ్మ, మున్సిపల్ యూనియన్ కార్యదర్శి సాల్మన్,అధ్యక్షుడు చంటి, కోశాధికారి రాఘవ, రవి, సిఐటియు నాయకులు బాలసుబ్బయ్య, చెన్నారెడ్డి, బాబు, లక్ష్మీదేవి, డివైఎఫ్ఐ కార్యదర్శి విశ్వనాథ్, ఎస్ఎఫ్ఐ కార్యదర్శి సునీల్ పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** వైద్యరాలు పై హత్యాచారం చేసి, హత్య చేసిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శి దాసరి.విజయ్, డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా అంబేద్కర్ సర్కిల్ వద్ద నుంచి ఆర్‌డిఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. అనంతరం ఆర్‌డిఓ కార్యాలయ ఎఓ ఏవో తిరుపతయ్యకువినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓ మహిళా వైద్యురాలపై దారుణంగా హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షుడు జి ఏసుదాసు, సిపిఎం కమిటీ సభ్యుడు ఏ వినయ్ కుమార్, సిఐటియు మున్సిపల్ యూనియన్ వర్కర్స్ అధ్యక్ష కార్యదర్శులు బి. నాగన్న , ఎస్.శేఖర్ , శివన్న , లక్ష్మి , సరళ, జయ లక్ష్మి ,సుగుణమ్మ, పుల్లమ్మ, లక్ష్మి,మరియమ్మ, విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ నాయకులు మద్దతు తెలిపారు.



జమ్మలమడుగులో ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు, మహిళలు

మాల, మాదిగల మధ్య చిచ్చు పెట్టడం తగదు

వర్గీకరణ పాపం చంద్రబాబుదే
జెఎసి ఆధ్వర్యంలో భారత్ బంద్

ప్రజాశక్తి - మైదుకూరు

బుధవారం మాల మహానాడు జిల్లా యూత్ ప్రెసిడెంట్ తిట్ల చిట్టిబాబు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక రాయల కూడలిలో మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అత్యున్నత న్యాయస్థానం అయినటువంటి సుప్రీం కోర్టు జడ్జీలు 2004లో వర్గీకరణ చెల్లదని కొట్టేసిందని, ప్రస్తుతం అదే సుప్రీంకోర్టు వర్గీకరణ చెల్లుతుందని తీర్పు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. అంటే గతంలో ఇచ్చినటువంటి న్యాయమూర్తులు చదువుకున్నవారు కాదా? వారికి చట్టం తెలియాదా? అని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చీకటి ఒప్పందమే ఈ వర్గీకరణకు కారణమని తెలిపారు. వీళ్లిద్దరి మధ్య జరిగినటువంటి సంభాషణను కోర్టు ద్వారా చెప్పించి అన్నదమ్ములైనటువంటి మాల మాదిగల మధ్య చిచ్చుపెట్టి తమ ఓట్ల స్వార్థం కోసంకులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెట్టి దళితుల రిజర్వేషన్ తీసేయడానికి కంకణం కట్టుకొన్నారన్నారు. దేశంలో ఉన్నటువంటి ప్రధానమంత్రి మోడీ ఒక మతానికి సంబంధించిన వాడిగా అడుగులు వేస్తున్నారని విమర్శించారు. ఈ వర్గీకరణ అంశాన్ని వెనక్కి తీసుకొని రాజ్యాంగాన్ని అనుసరించి రాజ్యాంగం ప్రకారం దళితులందరికీ 15 శాతం రిజర్వేషన్ కాకుండా 25 శాతం పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నర్రా వెంకటసుబ్బయ్య, భూమి రెడ్డి చిన్న మాధవయ్య, బండి పుల్లయ్య, పసల సుధాకర్, జకరయ్య, టైలర్ పసల పవన్, కొత్తపల్లి చంద్రమౌళి, గోపాల్, కిరణ్, డేవిడ్, యేనోశ్ కుమార్, కమ్మ నరసింహులు పాల్గొన్నారు. **ఖాజీపేట**: ఎస్‌సి వర్గీకరణపై సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పును వ్యతిరేకస్తూ బుధవారం చేపట్టిన భారత్ బంద్ విజయవమైంది. రాష్ట్ర మాల మహానాడు గున్నం పార్టీ వెంకటరమణ ఆధ్వర్యంలో మండలంలో స్కూల్స్, వ్యాపార దుకాణాలు బంద్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు సాలయ్య, వసంతరావు, పుల్లయ్య, ఏలిసా, ఏసన్న, శరత్, కిషోర్, గణేష్, బాబు, మునిస్వామి, భాస్కర్, సుదర్శన్, ఆనందరావు, ప్రసాద్ బాబు, జెర్మియా, విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు :** పాలకులు మాలమాదిగల మధ్య చిచ్చుపెట్టే విధంగా వ్యవహరిస్తున్నారని మాలజాతి ఇప్పటికైనా నిద్రమేల్కొనాలని లేనిపక్షంలో జాతి సర్వనాశనమవుతుందని జాతీయ మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు గోస మనోహర్ అన్నారు. స్థానిక రాజీవ్‌సర్కిల్‌లో భారత్‌బంద్ సందర్భంగా బుధవారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వేసిన బీజమే నేటికీ మాలమాదిగల మధ్య చిచ్చు రగులుతూనే ఉందన్నారు. ఈ ఎస్సీ వర్గీకరణ పాపం ఆయనదే అన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వేంటనే నిలుపుదల చేయాలన్నారు. ఎస్సీ ఉపకులాలను విడగొట్టి బిజెపికి అనుకూలమైన ఉపకులాలను తన ఓటుబ్యాంకుగా మార్చుకోవాలని బిజెపి అగ్రనేతలు కుట్రలు చేస్తున్నారన్నారు. భారత్‌బంద్ సందర్భంగా వ్యాపార సముదాయాలను, విద్యాసంస్థలను మూయించారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళాకన్వీనర్ చింతల దానమ్మ, జిల్లా ప్రదాన కార్యదర్శి సాత్రి సురేష్, కొప్పెల్ల రవికుమార్, జి.కె.జ్యోతి, యువజననాయకుడు శరత్‌కుమార్ ,రాజారావు, రాజేష్, విజయ్ పాల్గొన్నారు. **కొండాపురం :** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలమహానాడు నాయకులు కొండాపురంలోని బైపాస్ రోడ్డు వద్ద నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు మనోహర్‌బాబు, జయంతు, వెంకటేష్, ప్రబుదాసు, కృపాకర్ చిన్న రాముడు పాల్గొన్నారు.



మైదుకూరులో ర్యాలీ నిర్వహిస్తున్న మాలమహానాడు నాయకులు

గ్రామసభలను విజయవంతం చేయాలి

- కలెక్టర్ శివశంకర్ లోతేటి

ప్రజాశక్తి - కడప

నెల 23న రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న గ్రామసభలను జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల్లో విజయవంతం చేయాలని కలెక్టర్ శివశంకర్ లోతేటి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్ నుంచి అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న గ్రామసభల సంసిద్ధతపై కలెక్టర్ మండలాల క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 23న నిర్వహించే గ్రామసభలలో ఆయా మండల ప్రత్యేక అధికారులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రజాస్వామ్య పద్ధతిలో గ్రామసభలు నిర్వహించి గ్రామాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకోవడం జరుగుతోందన్నారు. గ్రామ సభలకు అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులను, సామాజిక బాధ్యత వహించే ప్రతిఒక్కరినీ కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. రాష్ట్రాభివృద్ధికి పట్టు గొమ్మలు గ్రామాలే అని నమ్మిన రాష్ట్ర ప్రభుత్వం గ్రామసభల ద్వారా గ్రామాల్లో అవసరాలను గుర్తించడం, అందుకు తగ్గ అభివృద్ధి పనుల నిర్వహణ కోసం ప్రణాళికలు రూపొందించుకుని గ్రామస్తుల సమక్షంలో ఆమోదిస్తుందని చెప్పారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టే అభివృద్ధి పనుల గుర్తింపు - ప్రణాళికా ప్రక్రియను రూపొందించుకునేందుకు గ్రామ సర్పంచ్ అధ్యక్షతన ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభలను నిర్వహించాలన్నారు. అందుకు ఆయా మండలాల ఇఒపిఆర్‌డిలు, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీర్లు, పంచాయతీ కార్యదర్శులు సంబంధిత పనులపై సమీక్షించుకుని వాటి నిర్వహణకు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామసభలు పూర్తయిన వెంటనే ప్రభుత్వం రూపొందించిన ఇఎంఎంఎస్ యాప్ ద్వారా ఫొటోలు వీడియోలు, సంబంధిత మినిట్స్ నోట్ డాక్యుమెంట్లను అప్ లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు గ్రామంలో ప్రతీ కుటుంబానికి 100 రోజుల ఉపాధి హామీ పనిని కల్పించడంపై గ్రామ సభలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

సమిష్టి కృషితో మండల అభివృద్ధి సాధ్యం : ఎంపిపి

ప్రజాశక్తి-కలసపాడు

మండలం అన్ని రంగాలలో ముందుకు సాగాలంటే అందరి కృషి తప్పనిసరి ఎంపిపి బోధనబోయిన నిర్మల నారాయణ అన్నారు. బుధవారం స్థానిక ఎంపిడిఒ సభాభవనంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపిడిఒ మహబూబ్‌బీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపిపి మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో మౌలిక వసతులకు, అభివృద్ధి పనులకు అనేక లక్షల రూపాయలు గడిచిన ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. ప్రస్తుతం వచ్చిన నూతన ప్రభుత్వం ఇంతవరకు ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చుకోలేకపోయిందని ఆమె అన్నారు. ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపిటిసిలు, కో-ఆప్షన్ సభ్యులు కలిసికట్టుగా పనిచేస్తే అభివృద్ధి సాధించవచ్చన్నారు. ప్రజల కోసమే ప్రజా ప్రభుత్వం ఉందని, స్వార్థ ప్రయోజనాలకు చోటు ఉండదని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎఇ అల్లా బకాష్, పిఆర్ ఎఇ హసీనా పర్వైజ్, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి

ప్రజాశక్తి - కడప అర్బన్ : పాఠశాల విద్య పూర్వ ఆర్‌జెడి వై.రాఘవరెడ్డిపై వచ్చిన అవినీతి, అక్రమాల ఆరోపణలపై విచారణ సందర్భంగా చోటు చేసుకున్న సంఘటనలో ఓబులవారిపల్లె మండలం మంగంపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు జి.ఆదినారాయణరెడ్డిపై చర్యలు తీసుకోవాల్సిందేనని హ్యూమన్ రైట్స్ స్టూడెంట్ సెల్ అన్నమయ్య జిల్లా శాఖ అధ్యక్షులు శెట్టిపల్లె సాయికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం కడపలోని పాఠశాల విద్య ఆర్‌జెడి కార్యాలయంలో పరిపాలనాధికారి అరుణ్ కుమార్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్య కడప పూర్వ ఆర్‌జెడి వై.రాఘవరెడ్డిపై అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయని తెలిపారు. ఈ ఆరోపణలపై పలు ఉపాధ్యాయ సంఘాలతో పాటు, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి చేసిన ఫిర్యాదు మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విచారణకు ఆదేశించారన్నారు. గత నెల 18, 19 తేదీలలో రాష్ట్ర అధికారులు విచారణ చేపట్టారని, విచారణాధికారి నుంచి ఏలాంటి పిలుపు లేకపోయినా పాఠశాలలో హాజరు నమోదు చేసుకుని విచారణకు అక్రమంగా హాజరైన జి.ఆదినారాయణ రెడ్డిపై చర్యలు తీసుకోవడంలో అధికారులు వైఫల్యం చెందారన్నారు. ఆదినారాయణరెడ్డికి రాజకీయ ప్రాబల్యం ఉండటం వల్లే అతనిపై చర్యలు తీసుకోవడంలో అధికారులు వెనుకడుగు వేస్తున్నారని ఆరోపించారు.



డైరెక్టర్ కుమారస్వామి గుప్తాకు వాహనం, రికార్డులు అందజేస్తున్న టిడిపి నేతలు

ఎమ్మెల్సీ చొరవతో ట్రిపుల్‌ఐటికి అంబులెన్స్

ప్రజాశక్తి - వేంపల్లె

ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి చొరవతో మండలంలోని ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటికి అదనపు అంబులెన్స్ వచ్చినట్లు టిడిపి నేత జివి రమణ తెలిపారు. బుధవారం ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటి డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలన అధికారి డాక్టర్ రవికుమార్‌కు అదనపు ట్రిపుల్‌ఐటి వాహనాన్ని, సంబంధిత రికార్డులను జివి రమణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటిని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సందర్శించినప్పుడు అధికారులు అదనపు అంబులెన్స్ కావాలని కోరారు. ఆ మేరకు ఆయన కలెక్టర్ శివశంకర్ దృష్టికి తీసుకెళ్లారు. ట్రిపుల్‌ఐటికి అదనపు అంబులెన్స్ వాహనం అందజేసినందుకు డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలన అధికారి డాక్టర్ రవికుమార్, విద్యార్థులు, ఉద్యోగులు ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నేతలు డిసి సుబ్బారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, పోతిరెడ్డి శివ, కావలి భానుకిరణ్, మహేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డికి భద్రత పెంపు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

టిడిపి శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి భద్రతను పెంచుతున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఆ మేరకు ఎమ్మెల్సీ కార్యాలయ సిబ్బంది తెలిపారు. ప్రస్తుతం 1ప్లస్1 ఉన్న భద్రతను 2ప్లస్2గా మార్చారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై ఫిర్యాదులు చేస్తూ వాటిని నిగ్గు తేల్చే దిశగా సంబంధిత శాఖ మంత్రులను, అధికారులను కలిసి విచారణ వేగవంతం చేయాలని ఎమ్మెల్సీ ఫిర్యాదు చేశారు. ఆ దృష్ట్యా ఆయనకు భద్రతను పెంచినట్లు తెలుస్తోంది.

పశువులకు గాలికుంటు నివారణకు టీకాలు

ప్రజాశక్తి - ముద్దనూరు

పశువులకు సోకే గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి వాసా శ్రీనివాస సూచించారు. జాతీయ గాలికుంటు నివారణ కార్యక్రమంలో భాగంగా బుధవారం తిమ్మాపురం గ్రామంలో వాసా శ్రీనివాస ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని జమ్మలమడుగు పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వెంకట రామిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువులకు గాలికుంటు టీకాలు వేయడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి పాడి రైతులకు వివరించారు. దూడలు, గేదెలు, ఆవులు, ఎద్దుల వ్యాధి నిరోధక టీకాలు వేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

రేపు మండల వ్యాప్తంగా గ్రామ సభలు

ప్రజాశక్తి - ముద్దనూరు

ఈనెల 23న మండలంలోని 19 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ చంద్రమౌళీశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించి, అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు ఆయా గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సభల్లో గ్రామానికి కావల్సిన వసతులు, సమస్యలు తమ దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎంపిడిఒ తెలిపారు.

చాపాడు : మండల పరిధిలోని 22 గ్రామ పంచాయతీలలో శుక్రవారం గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు తెలిపారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించి గత ఏడాదిలో పూర్తి చేసిన పనులు, ఈ ఏడాది చేపట్టబోయే పనులపై గ్రామసభలో చర్చించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గోకులం షెడ్, గ్రావెల్ రోడ్లు, పండ్ల తోటల పెంపకం తదితర అంశాలపై గ్రామసభలో ప్రజలకు వివరిస్తారని తెలిపారు. ప్రజలు కార్యక్రమంలో పాల్గొని ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరయ్యే పథకాలను తెలుసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్, మండలస్థాయి అధికారి పాల్గొంటారని తెలిపారు.

క్రైం కార్నర్



గంజాయితో పట్టుబడిన నిందితులతో డిఎస్‌పి భక్తవత్సలం, సిబ్బంది

పూతరేకుల మాటున గంజాయి తరలింపు

తనిఖీలో పట్టుబడిన నాలుగు కిలోల గంజాయి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్)

ఉన్నత విద్యను అభ్యసించి అత్యున్నత శిఖ రాలను అధిరోహించవలసిన విద్యార్థులు పెడత్రోవ పట్టారు. జల్సాలకు అలవాటుపడ్డారో లేక అక్రమార్జన ద్వారా డబ్బు సంపాదించాలనుకున్నారో తెలియదు కానీ.. వైజాగ్‌లో చదువుతున్న కిరణ్‌కుమార్, బన్నీ ఎర్రగుంట్ల మండలానికి చెందిన విద్యార్థులు. ప్రయివేట్ ట్రావెల్స్ ద్వారా పూతరేకుల మాటున గంజాయి సరఫరా చేస్తూ పట్టణంలోని గౌరమ్మ కట్ట వీధి దగ్గర వాహనాలు తనిఖీ చేస్తున్న రెండవ పట్టణ పోలీ సులకు దొరికారు. నాలుగు కిలోల గంజాయితో పట్టుబడ్డారు. బుధవారం స్థానిక రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి భక్తవత్సలం ఆ వివరాలు వెల్లడించారు. నిందితుల నుంచి రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి, కోర్టుకు హాజరు పరిచారు. గంజాయి సీజ్ చేసి, నిందితులను అరెస్టు చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన రెండో పట్టణ సిఐ యుగంధర్, ఎస్ఐ ధనుంజయుడు, సిబ్బందిని డిఎస్‌పి అభినందించారు. యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని డిఎస్‌పి హితువు పలికారు.

బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలో బెల్ట్‌షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నాగ తులసి ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని బిదనంచర్ల గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న ఇరువురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 68 లిక్కర్ బాటిల్ స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే అంకాలమ్మ గూడూరు గ్రామంలో పేకాట ఆడుతున్న నలుగురును అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.6,140 స్వాధీనం చేసుకున్నామన్నారు. మండలంలో జూదం, బెల్ట్‌షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



మాట్లాడుతున్న ఎస్ఐ నాగ తులసి ప్రసాద్

పచ్చదనం పరుచుకుంటున్న 'కుందూ'

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలో అన్నవరం గ్రామం నుంచి చిన్నగురువలురు గ్రామం వరకు దాదాపు 10 కిలోమీటర్ల మేర కుందూ నది ప్రవహిస్తుంది. నదిలో నీటి ప్రవాహం ఏడాదిలో ఎక్కువ రోజులు కనిపిస్తూ ఉంటుంది. రాజోలి ఆనకట్ట వద్ద ఎత్తు ఎక్కువగా లేకపోవడంతో ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు కుందూ నదిలో నీటి ప్రవాహం ఉంటుంది. ఈ నీటి ఆధారంగా ఫిల్టర్లు, ఐడిసి పథకాల ద్వారా రైతులు పంట పొలాలకు సాగునీటిని పొందుతున్నారు. ఖరీఫ్ సీజన్‌లో పసుపు, వరి పంటలు సాగు చేస్తారు. ఈ నది తీర ప్రాంతంలో అన్నవరం, మడూరు, చియ్యపాడు, చాపాడు, ఖాదర్ పల్లె, సీతారామపురం, అల్లాడుపల్లె, శ్రీరాములపేట, పెద్ద గురవలూరు, చిన్న గురువలూరు, కుచ్చుపాప గ్రామాల పరిధిలో 4వేల ఎకరాలకు పైగా వ్యవసాయ భూమి సాగులో ఉంది. ప్రస్తుతం కుందూ తీర ప్రాంత గ్రామాల్లో పచ్చని పొలాలతో ఆహ్లాదకర వాతావరణం ఉంది.



కుందూ పరిధిలో సాగులో ఉన్న వరి, పసుపు



రికార్డుల గదిని పరిశీలిస్తున్న జెసి అదితిసింగ్

రైతుల అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- జాయింట్ కలెక్టర్ అదితిసింగ్

ప్రజాశక్తి - చాపాడు

రైతుల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ సిబ్బందిని ఆదేశించారు. చాపాడు రెవెన్యూ కార్యాలయాన్ని బుధవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డుల గదిని పరిశీలించారు. కార్యాలయంలో ప్రతి రికార్డును భద్రపరచాలని సూచించారు. రైతులకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న రికార్డుల గురించి అడిగి తెలుసుకున్నారు. మండల పరిధిలో గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే పనుల గురించి ఆరా తీశారు. రైతులకు నష్టపరిహారం పూర్తిస్థాయిలో ఎందుకు ఇవ్వలేదని సిబ్బందిని ప్రశ్నించారు. ఇంకా చెల్లింపులు జరగని రైతుల వివరాలను వెంటనే తమ దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ రవీంద్రారెడ్డి, డిటి యామిని, ఆర్ఐ ప్రమీ, సిబ్బంది పాల్గొన్నారు.

పంట నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి - మైదుకూరు

మండలంలోని రైతులు ఖరీఫ్ 2024 సీజన్‌కు సంబంధించిన పంట నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని పి.ప్రసన్న రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలో జరుగుతున్న పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంట వేసిన ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని కోరారు. సిబ్బంది తప్పనిసరిగా పంట, సర్వే నెంబరును పరిశీలించి పంట నమోదు చేయాలన్నారు. పంట నమోదు ప్రాముఖ్యత గురించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రీ సర్వే చేసిన గ్రామాల్లో సాగుచేసిన పంట పొలాలు విస్తీర్ణంలో తేడాలు ఉంటే ఆయా గ్రామాల వీఆర్వో, సర్వేయర్లను సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. కౌలు రైతులు పంట సాగు చేసే వారి పేరు మీద పంట నమోదు చేయించుకోవాలన్నారు.

వేముల : మండలంలోని మీదిపెంట్ల రెవెన్యూ గ్రామంలో పంటు నమోదు కార్యక్రమాన్ని బుధవారం మండల వ్యవసాయాధికారి చెన్నారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 4,936 ఎకరాల్లో ఈ పంట నమోదు పూర్తయిందన్నారు. 2024 ఖరీఫ్‌లో రైతులు సాగు చేసిన ప్రతిపంటను ఈ క్రాప్ చేసుకోవాలని సూచించారు. రైతు సేవా కేంద్రాల్లో లభించే పొటాష్, డిఎపి, కాంప్లెక్స్ ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మీదిపెంట్ల ఆర్‌ఎస్‌కె అసిస్టెంట్ సంతోష్ నాయక్, రైతులు పాల్గొన్నారు.

నీట మునిగిన పంట పొలాలు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలోని బిదనంచర్ల నుంచి చెర్లోపల్లెకు లింకు రోడ్డు ఏర్పాటు చేయడంతో కొంతమంది రైతుల పంట పొలాలు నీట మునిగాయి. బిదనంచర్ల గ్రామ రైతు వెంకట్రామిరెడ్డికి చెందిన రెండు ఎకరాల టమోటా నీట మునిగిపోయింది. రోడ్డు ఏర్పాటు సమయంలో అధికారులు నీరు పోయే విధంగా చర్యలు తీసుకోలేదు. దీంతో ఇప్పుడు ఇలాంటి పరిస్థితి వచ్చిందని బాధిత రైతులు వాపోతున్నారు. అధికారులు తగు చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా చూడాలని, అధికారులు పరిశీలించి న్యాయం చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు.

ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి

- ఎంపిపి చల్లా గంగాదేవి

ప్రజాశక్తి - వేముల

మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలని ఎంపిపి చల్లా గంగాదేవి సూచించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ సమావేశాన్ని నిర్వహించారు. ఆయా శాఖల వారీగా సమీక్షించారు. విద్యుత్ శాఖ ద్వారా పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ శ్రీకాంత్‌రెడ్డి కోరారు. ఈ స్కీమ్ కింద అర్హత పొందిన ప్రతి కుటుంబానికి ఒక కిలోవాట్ సోలార్ సిస్టమ్‌కు రూ.30వేలు, 2 కిలోవాట్ల సోలార్ సిస్టమ్‌కు రూ.60వేలు, 3 కిలోవాట్ల సోలార్ సిస్టమ్‌కు రూ.78వేలకు పైగా కేంద్రం ఆర్థికసాయం అందిస్తుందని వివరించారు. రాబోవు రోజుల్లో అన్ని గ్రామాల్లో సోలార్ విద్యుత్ అమలులోకి వస్తుందని ఎఇ దినేష్ ప్రజాప్రతినిధులకు వివరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పలు సమస్యల గురించి సభ్యులకు వివరించారు. రోడ్లు భవనాలశాఖ ద్వారా జరిగిన ప్రగతిని ఆ శాఖ ఎఇ గణేష్‌రెడ్డి ప్రజాప్రతినిధులకు వివరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఇందిరరాణి, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ సెక్రటరీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆర్‌టిఒ కార్యాలయం ఇక అవినీతి రహితం కావాలి

- ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్)

ఇక నుంచి ఆర్‌టిఒ కార్యాలయం అవినీతి రహితం కావాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రొద్దుటూరు ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయాన్ని బుధవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యాలయానికి వచ్చిన ప్రజలతో ఆయన మాట్లాడి ఎవరైనా అధికారులు లంచం అడిగితే తన దృష్టికి తేవాలన్నారు. కార్యాలయం బయట ప్రజల వాహనాలు ఎందుకు పార్క్ చేస్తున్నారు.. కార్యాలయ ప్రాంగణంలోనికి ఎందుకు రానివ్వడం లేదని ఎంవిఐ నారాయణ నాయక్‌ను ప్రశ్నించారు. అధికారికంగా తాము ఎవ్వరికి చెప్పలేదని కార్యాలయానికి వచ్చేవారు అక్కడ వాహనాలను పార్క్ చేసేస్తున్నారని, ఇకపై వాహనాలను లోపలికి రప్పించేలా చర్యలు తీసుకుంటామని బదులిచ్చారు.

బొప్పాయి రైతులకు ప్రోత్సాహం

ముద్దనూరు : బొప్పాయి పంట సాగు చేయాలనుకునే రైతులకు ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా ప్రోత్సాహం అందిస్తుందని ఉద్యానశాఖ అధికారి మల్లేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ కొత్తగా బొప్పాయి పంట సాగు చేయాలనుకునే రైతులకు ప్రభుత్వం ఉద్యాన విస్తరణ పథకం కింద ఒక హెక్టర్‌కు రూ.18,500 చొప్పున రాయితీ ఇస్తుందన్నారు. ఆసక్తిగల రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, 1-బి, బ్యాంకు పాసు బుక్, పాస్‌పోర్ట్ సైజు ఫొటో, మొక్కలు కొనుగోలు చేసిన నర్సరీ బిల్లును సమర్పించాలన్నారు. ఆయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని మలేశ్వర్‌రెడ్డి కోరారు.



జెసిబితో కంపచెట్లు తొలగిస్తున్న సిఐ

కంప చెట్లు తొలగింపు

ప్రజాశక్తి - ముద్దనూరు

పోలీసు శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఎస్‌పి ఆదేశాల మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్ సిఐ దస్తగిరి ఆధ్వర్యంలో బాలికల ఉన్నత పాఠశాల వద్ద జెసిబితో కంపచెట్లు, చెత్త చెదారం తొలగించారు. సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. రోగాల బారిన పడకుండా ఉండేందుకు పరిసరాల ప్రాముఖ్యత అవసరమన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

వరి విత్తనాలు మంజూరు

ప్రజాశక్తి - దువ్వూరు

గ్రామీణ విత్తనోత్పత్తి పథకంలో భాగంగా మండలానికి 210 ప్యాకెట్లు బిపిటి 5204 వరి విత్తనాలు వచ్చాయని రైతు శిక్షణ కేంద్రం ఇన్‌ఛార్జి డిడిఎ రమణారెడ్డి తెలిపారు. దువ్వూరు-2 రైతు సేవా కేంద్రంలో బుధవారం నారుమడి, యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు చేశారు. నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించడమే ముఖ్య లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఎఒ పద్మజ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త మాధవి, ఎఒ అమర్‌నాథ్‌రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకుడు రామ్‌చరణ్ పాల్గొన్నారు.



మాజీ సిఎం జగన్‌తో మాట్లాడుతున్న శాంతరాజు, మాజీ ఎమ్మెల్యే

మాజీ సిఎం జగన్‌ను కలిసిన నేతలు

ప్రజాశక్తి - చాపాడు

మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వైసిపి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బుధవారం చాపాడు జడ్పిటిసి రాజీ భర్త శాంతరాజు కలిశారు. మైదుకూరు మాజీ ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి సమక్షంలో నియోజకవర్గ పరిధిలోని జడ్పీటీసీలు కలిశారు. జడ్పీ చైర్మన్ ఎన్నికకు సంబంధించి జడ్పిటిసిలతో జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చాపాడు జడ్పిటిసి భర్త శాంతరాజు జగన్‌ను కలిసి మండల పరిధిలోని రాజకీయ పరిస్థితులపై మాట్లాడారు. జడ్పీ చైర్మన్‌గా పార్టీ సూచించిన వ్యక్తిని ఎన్నుకునేందుకు కట్టుబడి ఉంటామని తెలిపారు. మరం జడ్పిటిసి రామగోవింద్‌రెడ్డిని జడ్పీ చైర్మన్‌గా జగన్ ప్రకటించారు.

విధుల్లో విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యం

- సర్పంచ్ రామాంజనమ్మ

ప్రజాశక్తి - వేముల

వేముల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ సిబ్బందికి చెప్పినా పట్టించుకోవడం లేదని సర్పంచ్ రామాంజనమ్మ పేర్కొన్నారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. విద్యుత్ సమస్యలపై లైన్‌మెన్ హేమచంద్ర, సచివాలయ జెఎల్‌ఎం పవన్‌కు విద్యుత్ సమస్యలపై ప్రజలు ఫిర్యాదు చేశారన్నారు. ఇందుకు వారు స్పందించలేదని ఆరోపించారు. ఈ విషయమై విద్యుత్ అధికారులకు తాను కూడా చెప్పానని, అయినా ప్రయోజనం లేదని పేర్కొన్నారు. సర్పంచ్ మాటకే విలువ లేకుండా పోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 6నెలల నుంచి ఎర్త్ ఫీజు, వీధి లైట్లు సమస్యలు చెప్పామన్నారు. ఇప్పటికైనా విద్యుత్ సిబ్బంది స్పందించి సమస్యలను పరిష్కరించాలని సర్పంచ్ కోరారు.

ఆర్కేవ్యాలీ సిఐగా బాధ్యతలు చేపట్టిన నాగరాజు

ప్రజాశక్తి - వేముల

ఆర్కేవ్యాలీ సిఐగా నాగరాజు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ నాగరాజు మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పని చేస్తానని తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఎ.గోవింద్‌రెడ్డి ప్రొద్దుటూరుకు బదిలీ అయ్యారు.



సిఐని సన్మానించిన మైనార్టీలు

ప్రజాశక్తి - ఖాజీపేట

ఖాజీపేట సిఐ ఆర్.మోహన్‌ను బుధవారం రాష్ట్ర ముస్లిం మైనారిటీ నాయకులు సిద్దారం ఖదీరుల్లా ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు జాఫర్, కె.కె.బ్రదర్స్, ఖలీల్, అబ్దుల్లా, తవశిత్ పాల్గొన్నారు.

వేంపల్లె ఎస్ఐగా రంగారావు

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లె ఎస్ఐగా రంగారావు బాధ్యతలు స్వీకరించారు. ఆర్కేవ్యాలీ పోలీసుస్టేషన్‌లో ఎస్ఐగా పని చేస్తున్న రంగారావు సాధారణ బదిలీల్లో వేంపల్లెకు రెండవ ఎస్ఐగా రంగారావును పోలీసు ఉన్నతాధికారులు బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం ఎస్ఐ రంగారావు బాధ్యతలు స్వీకరించారు. సిఐ సురేష్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి, శాంతి భద్రతలు, ట్రాఫిక్ సమస్యలపై చర్చించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ రంగారావు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలు పోలీసులకు సమాచారం ఇస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. వాహ నాదారులు కూడా ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా సహకరించాలని కోరారు. రోడ్లపై వాహనాలను ఎక్కడ పడితే అక్కడ నిలపరాదని సూచించారు. అలా చేస్తే కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానా విధిస్తామన్నారు. చెడు అలవాట్లుకు దూరంగా ఉండాలని కోరారు. రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ఆయా పార్టీల రాజకీయ నాయకులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ కోరారు.

మహారాజశ్రీ జమ్మలమడుగు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టులో

O.S.No.104/2021

నార్పల కుమార్ రెడ్డి, తండ్రి నరసింహారెడ్డి, వయస్సు 27 సంవత్సరాలు, వ్యవసాయం 1/97, కర్మలవారిపల్లి గ్రామం, మైలవరం మండలం, వై.ఎస్.ఆర్ జిల్లా. ...వాది

Vs

To
గంగు ఆనంద్, తండ్రి వంశీ, వయస్సు సుమారు 58 సంవత్సరాలు, ప్రైవేటు స్కూల్ కరస్పాండెంట్, 15వ వార్డ్, టెక్కే ముబారక్ ఫంక్షన్ హాల్ మరియు గవర్నమెంట్ ఉర్దూ జూనియర్‌కాలేజీ, నంద్యాల టౌన్ & మండలం, కర్నూల్ జిల్లా. ...ప్రతివాది

దావా సమను

ప్రోనోట్ బాకీకి సంబంధించి డిక్రీ కోరుచూ వాది, ప్రతివాది అయిన నీ పైన దాఖలు చేసిన దావా మీ హాజరు కొరకు 27.08.2024వ తేదికి వాయిదా వున్నది. కావున ఇందుకు మీకు ఏవైన ఆక్షేపనలు వున్న యెడల ఆ రోజు ఉదయం గం.10.30 ని.లకు రాజశ్రీ కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకోనేది. లేనంతట విషయం మీ పరోక్షంలో తీర్మానించబడునుయని తెలియజేయటమైనది.

వాయిదా తేది: 27.08.2024

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

ఎం.ఎస్.చంద్రశేఖర్ రెడ్డి
వాదుల తరపు అడ్వకేట్, జమ్మలమడుగు.

మహారాజశ్రీ జమ్మలమడుగు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టులో

O.S.No.151/2020

అరవ పెద్దిరాణి, భర్త రాంబాబు, వయస్సు 47 సంవత్సరాలు, 1/93/3, చింతకుంట గ్రామం, ముద్దనూరు మండలం, వై.ఎస్.ఆర్.జిల్లా. ...వాది

Vs

To
సనం వెంకటప్రసాదరెడ్డి, తండ్రి రాజవరదారెడ్డి, వయస్సు సుమారు 30 సంవత్సరాలు, మొబైల్ షాప్ యజమాని, కొట్టాలపల్లి గ్రామం, ముద్దనూరు మండలం, వైఎస్ఆర్ జిల్లా. ...ప్రతివాది

దావా సమను

ప్రోనోట్ బాకీకి సంబంధించి డిక్రీ కోరుచూ వాది, ప్రతివాది అయిన నీ పైన దాఖలు చేసిన దావా మీ హాజరు కొరకు 29.08.2024వ తేదికి వాయిదా వున్నది. కావున ఇందుకు మీకు ఏవైన ఆక్షేపనలు వున్న యెడల ఆ రోజు ఉదయం గం.10.30 ని.లకు రాజశ్రీ కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకోనేది. లేనంతట విషయం మీ పరోక్షంలో తీర్మానించబడునుయని తెలియజేయటమైనది.

వాయిదా తేది: 29.08.2024

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

ఎం.ఎస్.చంద్రశేఖర్ రెడ్డి
వాదుల తరపు అడ్వకేట్, జమ్మలమడుగు.

IN THE COURT OF THE HON'BLE IIIRD ADDL JUNIOR CIVIL JUDGE, KADAPA

O.S.No. 386/2024

Rayalaseema Grameena Bank, Now called as AP Grameena Bank, Represented by its branch manager, Pendlimarry Branch, Kadapa district. **...Plaintiff**

Vs

P.Gangi Reddy S/o P. Balireddy, Hindu, aged about 55 years, having died his LR Defendant No: 1

1.P.Kumari W/o Late P. Gangi Reddy, Hindu, aged about 54 years, Housewife, Residing at D.No: 3/251, Pagadalapalle village, Pendlimarri Mandal, Kadapa District.

2. R.Nagamalla Reddy S/o R. Nagamalla Reddy, Hindu, aged about 56 years, cultivation, Pendlimarri village, presently residing at Kothasangatipalle village, Pendlimarri Mandal, Kadapa District.

All are residing at DNo: 16/26, Devunikadapa Road, Masapeta, Kadapa city. **...Defendants**

NOTICE

Please take this notice that the above suit filed by the plaintiff bank for recovery of the suit amount against you stands posted on 27-08-2024 for appearance of you before the Hon'ble court at 10.30 AM either by yourself or through your advocates failing which the matter will be decided in your absence.

A.RAJA REDDY,
Advocate for the Plaintiff

మహారాజశ్రీ జమ్మలమడుగు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టులో

E.P.No. 27/2021
O.S.No.25/20211

గోపిరెడ్డి వెంకటరామప్రసాదరెడ్డి, తండ్రి రామిరెడ్డి, వయస్సు 53 సం॥లు, వ్యవసాయం, జమ్మలమడుగు టౌన్ & మండలం, కడప జిల్లా. ...పిటీషనర్/డిహెచ్ఆర్

Vs

బిల్లు సత్యరాజు, తండ్రి యోహాన్, వయస్సు 61 సం॥లు, క్రిష్టియన్, ఎపిజిబిలో ఉద్యోగం, పెద్దపసుపుల మోటు, జమ్మలమడుగు టౌన్ & మండలం, కడప జిల్లా. ...రెస్పాండెంట్/జెడిఆర్

జప్తి నోటీసు

ఇందుమూలముగా నీకు తెలియజేయటం ఏమనగా, పిటీషనర్ నీ పై పొందిన డిక్రీ బాకీ రాబట్టుకొనటానికి, పిటీషన్ దాఖలు ఆస్తి కోరుచూ దాఖలు చేసిన పిటీషన్, నీ హాజరు కొరకు 13.09.2024తేదికి వాయిదా ఉన్నందున ఇందుకు నీకు ఏవైన ఆక్షేపణలు వున్నా, ఆ రోజు ఉదయం 10.30గం.లకు రాజశ్రీ కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేనంతట విషయం మీ పరోక్షంలో తీర్మానించబడును అని తెలియజేయుటమైనది.

SCHEDULE

House together with open site and up-stair bearing D.No.21/1133 (21/56-4 Old) situated in Kadapa Dist; Jammalamadugu Sub-Dist, Jammalamadugu Nagarapanchayat limits,

S.No.	Extent	Market as well as DHR's value
461/A	139.8sq.yds	Rs.5,00,000/-

Bounded by:
East-Open site of B.Rama Krishna Reddy, West-Peddapasapala Road, North-Road South Open site of B.Rama Krishna Reddy
within those boundaries buit up area i.e.house is 1040 sq.ft.

వాయిదా తేది: 13.09.2024

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

ఎం.ఎస్.చంద్రశేఖర్ రెడ్డి
పిటీషనర్ తరపు లాయర్, జమ్మలమడుగు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE : KADAPA

G.O.P. No. 37/2024

(In the matter of permission to Dispose of property of minor Anna Reddy Bala Yogiswar Reddy, S/o Late A. Bala Somi Reddy @ Bala Swami Reddy, aged about 17 years, Rep. by his mother and natural guardian Smt. Annareddy Rama Thulasamma, wife of Late Annareddy Bala Somi reddy @ Bala Swamy Reddy).

Anna Reddy Bala Yogiswar Reddy, S/o Late A. Bala Somi Reddy @ Bala Swami Reddy, aged about 17 years, Student, Hindu, Resident of D.No.2/24, Chinthala Juturu Village, Vemula Mandal, YSR Kadapa District, Rep. by his mother and natural guardian Smt. Annareddy Rama Thulasamma, wife of Late Annareddy Bala Somi reddy @ Bala Swamy Reddy, aged about 43 yers, Hindu, Cultivation, Resident of D.No.2/24, Chinthala Juturu Village, Vemula Mandal, YSR Kadapa District.

...Petitioner

Vs

NIL.To whom so ever concern. **...Respondents**

జనరల్ పబ్లిక్ నోటీసు

పై నెంబరు పిటీషన్లోని మైనరు అన్నారెడ్డి బాలయోగీశ్వర రెడ్డి అను అతను అన్నారెడ్డి బాలస్వామి రెడ్డి మరియు అన్నారెడ్డి రామ తులసమ్మగార్ల కుమారుడు. అన్నారెడ్డి బాలస్వామి రెడ్డి తన జీవితకాలములో తన సోదరులతో కలిసి 20.07.2017వ తేదీన రిజిష్టరు భాగపరిష్కారపు దస్తావేజు నెంబరు 2909/2017గా వ్రాసుకున్నారు. అందులో సి-షెడ్యూలు ఆస్థి ఇతని వాటాకు వచ్చినది. తరువాత 15.10.2023వ తేదీన అన్నారెడ్డి బాలస్వామి రెడ్డి చనిపోయినారు. అతనికి వారసులుగా ఆయన భార్య అన్నారెడ్డి రామతులసమ్మ మరియు మైనరు పిటీషనరు మాత్రమే కలరు. మైనరు పిటీషనరు తన తల్లి అయిన అన్నారెడ్డి రామతులసమ్మ సంరక్షణలో వున్నాడు. మైనరు హైదరాబాదులోని కోనేరు లక్ష్మయ్య ఇన్స్టిట్యూట్ లో బి.టెక్ మొదటి సంవత్సరము చదువుతున్నాడు. ఇతని చదువులకోసము మరియు కుటుంబ అవసరాలకు గానూ మైనరు పిటీషనరు యొక్క తల్లి అయిన అన్నారెడ్డి రామతులసమ్మగారు షెడ్యూలు దాఖలా ఆస్థిని అమ్మదలచి అందుకు గానూ అన్నారెడ్డి రామతులసమ్మ గార్డియన్‌గా సదరు మైనరు వాటాకు సంబంధించిన షెడ్యూలు ఆస్థిని విక్రయించుటకు అనుమతి కోరుచూ రాజశ్రీ ప్రధాన జిల్లా జడ్జి కోర్టు వారి ఉత్తర్వులు ఇవ్వవలసినదిగా పై జి.ఒ.పి. నెంబరు 37/ 2024 దాఖలు చేయడమైనది. కావున సదరు విషయములో ఎవ్వరికైననూ ఎలాంటి ఆక్షేపణలు వున్నయెడల రాజశ్రీ ప్రధాన జిల్లా జడ్జి కోర్టులో 09.09.2024వ తేదీన ఉదయం 10-30 గం॥లకు స్వయముగా కానీ, వకీలు ద్వారా గానీ రాజశ్రీ కోర్టుకు వచ్చి మనవి చేసుకోవలసినదిగా యిందుమూలముగా తెలియజేయడమైనది.

SCHEDULE

కడప జిల్లా, కడప రిజిస్ట్రేషన్ జిల్లా, పులివెందుల సబ్-రిజిస్ట్రేషను జిల్లా, వేముల మండలం, చింతలజూటూరు గ్రామ పొలములో
1) సర్కారు కుష్కి యస్. నెం. 184/పి4 లో విస్తీర్ణము ఎ.సి. 1.20 సెంట్లు పూరా.
2) సర్కారు కుష్కి యస్. నెం. 16-1 లో విస్తీర్ణము ఎ.సి. 2.05 సెంట్లు పూరా.
3) సర్కారు కుష్కి యస్. నెం. 17 లో విస్తీర్ణము ఎ.సి. 1.76 సెంట్లు పూరా. 4) సర్కారు కుష్కి యస్. నెం. 20-2 లో విస్తీర్ణము ఎ.సి. 0.36 సెంట్లు పూరా. మొత్తము 5ఎకరములు 37 సెంట్లు వ్యవసాయ భూమి.

//By Order of the Court//

జి. రామలింగా రెడ్డి,
ఆర్. చంద్రఓబుల్ రెడ్డి,
సి. హెచ్. గిరిబాబు,
అడ్వకేట్స్, కడప.